

పూర్తి వివరాలు 2వ పేజీలో...

keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
సోమవారం , 31 అక్టోబర్ 2022 సమగ్ర తెలుగు దినపత్రిక

# కబడ్డీ ఛాంపియన్ నల్గొండ

## విజయవంతంగా ముగిసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి కబడ్డీ ఛాంపియన్ షిప్ ట్రోఫీ







# ఎన్ఈపీ 2020ని రద్దు చేయాలి

**ఖమ్మం, కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన జాతీయ విద్యా విధానం దేశ సమైక్యతకు, రాజ్యాంగ విలువలకు ప్రమాదమని దాన్ని విరమించు కోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జీ.వి.నాగమల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో కట్టా పద్మ అధ్యక్షతన జరిగిన మహాసభలో జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ దేశ లౌకిక, ఫెడరల్ విధానాన్ని దెబ్బతీసే ఎన్ఈపీ ప్రమాదకరం అన్నారు. సీపీఎస్ ని రద్దుచేసి పాతపెన్షన్అమలు చేయాలన్నారు. దేశమంతా ఒకే విధానం అమలు చేయాలని చూస్తున్న కేంద్ర పాలకులు ఒకే పెన్షన్ విధానం



ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. అదే విధంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు, నియామకాలు చేపట్టాలన్నారు. గత మూడు విడతలుగా బకాయి ఉన్న కరువు భత్యం చెల్లించాలని, పెండింగ్లో ఉన్న ఎరియర్ బిల్స్ విడుదల చేయాలని, జిపిఎఫ్, టీఎస్ జీఎల్ ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులో జాప్యాన్ని నివారించాలని కోరారు.

**నూతన మండలకమిటీ ఎన్నిక**

ఎస్ కే. సర్వర్ బాబు ఎన్నికల అధికారిగా రాబోయే సంవత్సరానికి నూతన కమిటీని ఎన్నుకు న్నారు. కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులుగా కె.లక్ష్మీ నారాయణ, ఎం.పుల్లయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కట్టాపద్మ, ఎండీ.ఆదిల్ కోశాధికారిగా ఎస్ కే.మౌలాలి, కార్యదర్శులుగా కె.వెంకట్రావు, బి పద్మజ, పి. హేమలత, ఎం.వెంకటేశ్వర్లు, సీహెచ్ నాగేశ్వరరావు, టి. అచ్చరావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బుర్రివెంకన్న, పి.జ్యోతి, విరిత తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరమణ ను పరామర్శించిన
# కార్పొరేటర్ కమర్తపు మురళి



**ఖమ్మం, కెరటం న్యూస్**

తెరాస నగర నాయకులు, రజక సంఘం నాయకులు, జర్నలిస్ట్ జక్కుల వెంకటరమణ యొక్క మాతృమూర్తి, మాజీ కౌన్సిలర్, డీసీఎంఎస్ డైరెక్టర్ జక్కుల లక్ష్మయ్య యొక్క ఒదిన జక్కుల రాధసులోచన ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలోని ప్రధాన ఆసుపత్రిలో మరణించారు. ఈ సందర్భంగా వారి కుమారుడు జక్కుల వెంకటరమణ నివాసానికి 24వ డివిజన్ కార్పొరేటర్, టి.ఆర్.ఎస్ పార్టీ ఖమ్మం నగర మాజీ అధ్యక్షులు, వస్త్ర వ్యాపారుల సంఘం నాయకులు, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు కమర్తపు మురళి విచ్చేసి ఆయనను పరామర్శించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని,సానుభూతిని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంబాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

# కార్మిక చట్టాలను రక్షించుకుందాం

**ఖమ్మం, కెరటం న్యూస్ ..**పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని,ప్రభుత్వాలు మహిళా సాధికారత అంటూనే చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ గురించి పట్టించుకోవడం లేదని ఐద్వా కేంద్ర కమిటి సభ్యురాలు అఫ్రోజ్ సమీన విమర్శించారు.సిఐటియు వన్ టౌన్ కన్వీనర్ జాలా శ్రీనివాస్ అధ్యక్షతన బొమ్మన సెంటర్ లో జరిగిన సభకు ఆదివారం ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం సిఐటియు రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ రంగానికి మాత్రమే న్యాయం చేయడంతో ధనవంతులు మరింత ధనవంతులయి,పేదలు మరింత పేదలయ్యారని విమర్శించారు. ప్రపంచంలో మన దేశం పేదరికంలో 121వ స్థానంలో నిలిచిందన్నారు.మతాన్ని అడ్డం పెట్టుకొని ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఇటువంటి క్లిష్టపరిస్థితుల్లో కూడా ఆదానీ, అంబానీ ఆస్తులు ఎలా పెరిగాయని ఆయన ప్రశ్నించారు. ఈ సభలో సిఐటియు జిల్లా నాయకులు యం.ఎ.జబ్బార్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు,మెడికల్ రిప్రజింటేటివ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండలు, గుమాస్తాల యూనియన్ జిల్లా అధ్యక్షులు బండారు యాకయ్య, దాసరి లక్ష్మీనారాయణ, జల్లి శ్రీను, దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కబడ్డీ

# ఛాంపియన్ నల్గొండ

## పురుషులు, మహిళ విభాగాల్లోనూ నల్గొండ, రంగారెడ్డిదే ప్రథమ, ద్వితీయ స్థానాలు

- ◆కబ'డ్డీ' ఛాంపియన్ ' నల్గొండ'
- ◆రన్నర్‌గా నిలిచిన రంగారెడ్డి
- ◆పురుషుల, మహిళల రెండు విభాగాల్లోనూ నల్గొండ , రంగారెడ్డి లదే మొదటి, ద్వితీయ స్థానాలు
- ◆విజయవంతంగా ముగిసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి కబడ్డీ ఛాంపియన్ షిప్ ట్రోఫీ
- ◆పురుష, మహిళా జట్ల విజేతలకు ట్రోఫీ తో పాటు రూ.లక్ష నగదు బహుమతి
- ◆ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ◆కోలాట నృత్యం, బాణసంచా వెలుగుల మధ్య వేదిక పైకి శీనన్న కు ఘన స్వాగతం
- ◆ముగింపు కార్యక్రమానికి పజాప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరు
- ◆యువజన విభాగం భీమనాథుల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పొంగులేటికి ఘన సన్మానం

**వనంనాగయ్య, కెరటం న్యూస్**




మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవాల్లో భాగంగా పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి కబడ్డీ ఛాంపియన్ షిప్ ట్రోఫి ఆదివారం విజయవంతం గా ముగిసింది. హెూరాహెూరీగా జరిగిన ఫైనల్ పోరులో పురుషుల విభాగంలో రంగారెడ్డి జట్టు పై నల్గొండ జట్టు విజేతగా నిలిచింది. మహిళల విభాగంలో కూడా రంగారెడ్డి జట్టుపై నల్గొండ జట్టు విజేతగా నిలిచింది. విజేతలుగా నిలిచిన పురుషుల విభాగం నల్గొండ జట్టుకు, మహిళా విభాగం నల్గొండ జట్టుకు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఛాంపియన్ షిప్ ట్రోఫితో పాటు రూ. లక్ష నగదు ను మొదటి బహుమతిగా అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన పురుషుల రంగారెడ్డి జట్టు కు, మహిళల రంగారెడ్డి జట్టు కు రూ. 75 వేల చొప్పున నగదు బహుమతులుగా అందజేశారు. ఇరు విభాగాల్లోనూ నల్గొండ, రంగారెడ్డి జట్లు మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలవడం విశేషం.

**తర్వాత స్థానాల్లో నిలిచిన ఆరు గురికి కూడా...**

మొదటి రెండు స్థానాల్లో కాకుండా తర్వాత ఆరు స్థానాల్లో నిలిచిన పురుషుల, మహిళల జట్లకు కూడా నగదు బహుతులను అందజేశారు. తృతీయ స్థానం రూ. 50వేలు, నాల్గవ స్థానం రూ. 40వేలు, ఐదవ స్థానం రూ. 30వేలు, ఆరవ స్థానం రూ. 20వేలు, ఏడవ స్థానం రూ. 15వేలు, ఎనిమిదవ స్థానం లో నిలిచిన ఇరు విభాగాల జట్లకు రూ. 10వేలను నగదు బహమతులుగా అందజేశారు. అదేవిధంగా వ్యక్తిగత ప్రతిభతో ఆటలో రాణించిన ఉత్తమ రైడర్, ఉత్తమ డిఫెండర్లుకు సైతం నగదు బహుమతులను అందజేశారు.

**పొంగులేటి కి ఘన స్వాగతం...**

పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పొంగులేటి కి నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. కోలాట నృత్యం, బాణాసంచా వెలుగుల మధ్య పూలు చల్లుతూ శీనన్నను వేదిక పైకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన పురుషుల, మహిళల ఫైనల్ పోటీలను శీనన్న కబడ్డీ ఆడి ప్రారంభించారు.

**అట్టహాసంగా ముగింపు...**

మూడు రోజుల పాటు ఉత్కంఠ భరితంగా సాగిన కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమాన్ని నిర్వాహకులు అట్టహాసంగా ముగించారు. పోటీల సందర్భంగా నిర్వహించిన కళా,సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. బాణాసంచాల వెలుగుల మధ్య ముగింపు వేడుక ఘనంగా సాగింది.

**ముఖ్య అతిథులు వీరే...**

పోటీల ప్రారంభానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. జగదీశ్వర్ యాదవ్, డీవైఎస్ వో పరంధామిరెడ్డి , కొత్తగూడెం జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జారే ఆది నారాయణ, లేళ్ల వెంకట్ రెడ్డి, ఏసీపీ ప్రసన్న కుమార్, సీఐ లు చంటి శ్రీధర్, అంజలి, పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, మద్దినేని బేబి స్వర్ణకుమారి , మట్టా దయానంద్, పిడమర్తి రవి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఆకుల మూర్తి, చావా శివరామకృష్ణ, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకని జైపాల్, వైరా నియోజక వర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాస రావు, ఎంపీపీ లు సామినేని హరి ప్రసాద్, గోసు మధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, చావా నారాయణ , గుర్రం తిరుమల రావు, సామినేని వెంకటయ్య, పోటీల ఆర్గనైజర్ కటికల క్రిస్టోఫర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

యువజన విభాగం ఆధ్వర్యంలో పొంగులేటికి

**ఘనసన్మానం...**

తమ అభిమాన నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి యువజన విభాగం ఘన సన్మానం నిర్వహించింది. యువజన విభాగం నాయకులు భీమనాథుల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ గజమాలతో పొంగులేటిని సత్కారించారు. తలపాగ, తల్వారు అందజేసి తమ అభిమానన్ని చాటుకున్నారు. వీరితో పాటు ఇంకా అనేక మంది నాయకులు , అభిమానులు పొంగులేటి ని ఘనంగా సత్కరించారు.

**పోటెత్తిన 'జనం'...**

చాలా కాలం తరువాత రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఖమ్మం జిల్లా కేంద్రంలో జరగడంతో ఖమ్మం నగరంలోని క్రీడాభిమానులతో పాటు జిల్లా నలుమాలల నుంచి వందలాది మంది పోటీలను వీక్షించేందుకు హాజరైయ్యారు. అంచనాకు మించి జనం రావడంతో పటేల్ స్టేడియం జనసంద్రంతో కిక్కిరిసింది. పోటీల మూడు రోజులు కూడా ప్రజల నుంచి విశేష ఆదరణ కనిపించింది.







# నిరుపయోగంగా మారిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్

## సిపిఐ ప్రజా పందా పార్టీ ఆరోపణ




మిషన్ భగీరథ నీళ్ల కోసం వాటర్ ట్యాంక్ ఎక్కిన అడవిరామవరం గ్రామస్తులు

**దుమ్ముగూడెం అక్టోబర్ 30 కెరటం న్యూస్ :**

తెలంగాణా రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందిస్తానని ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన మిషన్ భగీరదా పథకం ప్రకలకు ఉపయోగ పడకపోగా కాంట్రాక్టర్లు మాత్రం జేబులు నింపే పథకంలా మారిందని సిపీఐ ఎమ్ ఎల్ ప్రజా పందా డివిజన్ నాయకులు సాయన్న ఆరోపించారు. మండలంలో మారుమూల గ్రామమైన అడవి రామవరం గ్రామంలో మిషన్ భగీరథ ట్యాంక్ నిరుపయోగంగా ఉండగా ఇంటింటికి కనీసం నల్లాలు కూడా బిగించక ఆ గ్రామస్తులకు అందని ద్రాక్షాలా మారిన మిషన్ భగీరదా త్రాగునీటి సమస్యపై ప్రజా పందా పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులు మహిళలతో ఆదివారం నిరుపయోగంగా ఉన్న ఆ గ్రామ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. అడవి రామవరం గ్రామానికి వెంటనే మిషన్ భగీరదా త్రాగునీరు అంధించాలని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ తెలంగాణా మంత్రులు ఎమ్మెల్యే లు ఎం పి లూ ఏవత్ ప్రజా ప్రతినిధులు అధికార పార్టీ నాయకులు ఉప ఎన్నిక జరగబోవు."" మునుగోడు " లో మోహరించారని ఇంకా మన గోడు వినేదెవరని అవహేళన చేశారు. రామవరం గ్రామంలో గత అనేక సంవత్సరాల క్రితం ట్యాంక్ నిర్మించినానేటికి పైపు లైను వేయక ఇంటింటికి నల్లాలు బిగించక నిరుపయోగంగా వున్నదని రామవరం గ్రామస్తులు మాత్రం అందుబాటులో ఉన్న కలుషిత నీరు త్రాగుతూ అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కె సి ఆర్ ఇచ్చిన హామీలు నీటిమీద మూటల గానే మిగిలి పోయాయని ఆరోపించారు. కాంట్రాక్టర్లకు మాత్రం కాసులు కురిపిస్తున్నాయని అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు అనవసర విషయాలలో హడావుడి చేయడం తప్ప ఇలాంటి ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదని విమర్శించారు. ఇప్పటికయినా ప్రభుత్వం అధికారులు ప్రజా ప్రతినిధులు అడవిరామవరం గ్రామానికి మిషన్ భగీరదా త్రాగునీరు అందేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ప్రజా పంథా మండల నాయకులు సున్నం వీరభద్రం సున్నం సునీత ఆదిలక్ష్మి రంగమ్మ రజిత సీతారాములు తిరుపతమ్మ వెంకటమ్మ వీరమ్మ రజిని తదితరులు పాల్గొన్నారు




మిషన్ భగీరథ నీళ్ల కోసం అడవిరామవరం గ్రామ మహిళలు

# గెస్ట్ లెక్చరర్ పోస్టుల దరకాస్తుల ఆహ్వానం

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పొట్రు



**భద్రాచలం, కెరటం న్యూస్**

2022-23 విద్యా సంవత్సరము నకు గాను ఖమ్మం రీజియన్ లో గల గిరిజన సంక్షేమ గురుకుల నాలుగు డిగ్రీ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు బోధన సిబ్బంది(గెస్ట్ ఫ్యాకల్టీ) కొరకై అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పొట్రు ఒక ప్రకటనలో తెలిపారు. బోధన సిబ్బంది నియామకం పొందగోరు అభ్యర్థులు పీజీ నందు 55% తో పాటు నెట్/ సెట్/ పీహెచ్డీలలో ఏదైనా అర్హత కలిగి ఉండాలని, అట్టి అర్హతలు గల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. ఖమ్మం రీజియన్ ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెంలో మొత్తం ఆరు పోస్టు లు కలవని ఇంగ్లీష్-1, కెమిస్ట్రీ - 02,బోటనీ-01, జువాలజీ -01,కామర్స్-02, పోస్టులకు అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నకలు విద్యార్హతల ధ్రువ పత్రములతో జతపరిచి నేరుగా ఈ నెల 31 ఉదయం 10:00 నుండి 4 నవంబర్ 22 సాయంత్రం 5 గంటల వరకు గిరిజన సంక్షేమ గురుకుల బాలురు డిగ్రీ కళాశాల మణుగూరు మరియు భద్రాచలం నందు కార్యాలయం పని దినాలలో మాత్రమే సమర్పించాలని, దరఖాస్తు ఫారం ఖరీదు రూపాయల 100/- చెల్లించాలని అభ్యర్థులు సాధించిన అర్హత మార్కులు ఆధారంగా మాత్రమే ఎంపిక చేయబడునని ఆయన తెలుపుతూ, పైన చూపిన ఖాళీల సంఖ్యను తగ్గించుట పెంచుటకు మరియు ఈ ప్రకటన పూర్తిగా రద్దు పరచుటకు శ్రీయుత ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ భద్రాచలం వారికి పూర్తి అధికారం కలదని ప్రాంతీయ సమన్వయ అధికారి గురుకులం ఖమ్మం రీజియన్( గురుకులం సెల్ ఇంచార్జ్) డేవిడ్ రాజ్ తెలుపుతూ, ఇంకా ఏమైనా వివరాలు కావాలంటే సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 944 189 76 06 ద్వారా తెలుసుకోవాలని, మహిళా కళాశాలలో మహిళ లను మాత్రమే నియమించబడునని ఆయన అన్నారు.

# ఘనంగా పంచముఖ

## ఆంజనేయ స్వామికి కిరీట ధారణ మహోత్సవం



**భద్రాచలం, కెరటం న్యూస్**

రామమలవారికళ్యాణ మండపం రోడ్లో వేంచేసియున్న భద్రాద్రి శ్రీకృష్ణ దేవాలయంలో ఉప ఆలయం గా ఉన్న పంచముఖ ఆంజనేయస్వామికి కిరీట ధారణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకులు విరాళాలు సమర్పించిన భక్తులచే వేదమంత్రాలతో పూజించి స్వామికి కిరీట ధారణ చేశారు. భక్తులంతా జైశ్రీరామ్ అని భక్తిపార్వస్యంతో ఆంజనేయస్వామిని కీర్తించారు. భక్తులంతా స్వామివారి ఎదురుగా సుందరాకాండ పారాయణం చేశారు. తర్వాత ఆలయ కమిటీ విరాళాలు ఇచ్చిన భక్తుల్ని ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ అర్చకుల సేవలను మెచ్చుకున్నారు. పూజా నిర్వహణే కాక ఆలయ డెవలప్మెంట్ లో కూడా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవాలయ కమిటీతదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డు రవికి

# రివార్డు అందించిన వైరా ఏసిపి రెహమాన్



**మధిర, కెరటం న్యూస్**

సమన్లలో ఫంక్షనల్ వర్టికల్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న గోకుల రవికి వైరా ఏసిపి రెహమాన్ రివార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర సిఐ మురళి టౌన్ ఎస్సై సతీష్ కుమార్ పాల్గొన్నారు



# సిఐటీయు జిల్లా మహాసభలను జయప్రదంచెయండి

**భద్రాచలం, కెరటం న్యూస్**

భద్రాచలం సిఐటియు కార్యాలయంలో కొలగాని బ్రహ్మచారి అధ్యక్షులు జరిగిన సిఐటియు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ భద్రాచలంలో సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు జరగటం రానున్న కాలంలో ఈ జిల్లాలో మరిన్ని పోరాటాలు చేయడం కోసం జరిగే ఈ మహాసభను బహిరంగ సభను నవంబర్ 16 17 పండగ వాతావరణాన్ని తలపించాలని దానిలో భాగంగా నవంబర్ 1న అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో జరిగే ప్రభుత్వ విధానాలు కార్మికులపై ప్రభావం అనే అంశంపై సిఐటియు మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి సీనియర్ నాయకులు ఎస్ వీరయ్య పాల్గొంటున్నారని ఈ సెమినార్ను కార్మిక వర్గం విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్, జి పద్మ, వైవి రామారావు, పిట్టల అర్జున్, గద్దల శ్రీను, నబి, మర్లపాటి రేణుక, ఎన్ నాగరాజు చిలకమ్మా, పాల్గొన్నారు



# ఎండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్




**దుమ్ముగూడెం అక్టోబర్ 30 కెరటం న్యూస్**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని పనిచేసిన కూలీలకు ఇంతవరకు బిల్లులు రాకపోయేసరికి ఉపాధి కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అందుకని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను సిపియం రాష్ట్ర కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు ఆదివారం ములకపాడు పార్టీ కార్యాలయంలో అపార్టీ మండల కమిటీ సమావేశం యాలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూనికాకు కార్మికులకు ఏజెన్సీ ప్రాంతంలో తునికాకు రెండో పంట లాంటిదని అలాంటి తునికిఆకు కార్మికులకు ఇప్పటివరకు ఏడు సంవత్సరాల నుండి ప్రభుత్వం తునికాకు బోనస్ ఇవ్వలేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తునికాకు బోనస్ ను విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం కూలి జీవో ప్రకారంగా ప్రతిరోజు 600 ఇచ్చే విధంగా ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు నిత్యవసర సరుకులు ధరలను వెంటనే తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ప్రతి కి క్వింటాలకు 15వేల రూపాయలు వరి ధాన్యానికి 3000 రూపాయలు ఇవ్వాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గుర్తు చేశారు దుమ్ముగూడెం మండలంలో గిరిజన రైతులు త్రీ పేజ్ కరెంటు కోసం రైతులు తమ వాటా దానం కట్టినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం గానీ అధికారులు నుండి గాని ఎటువంటి స్పందన లేదని తక్షణమే త్రి ఫేస్ కరెంటు ఇవ్వాలని లేదంటే భవిష్యత్తులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన పోరాటాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుమ్ముగూడెం పార్టీ మండల మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, సరియం రాజమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు యలమంచి శ్రీనుబాబు, మర్మం సమ్మక్క, వాగే ఖాదర్ బాబు, కూరం వీరభద్రం ,సోయం వీరాజు, మహమ్మద్ బేగ్,సోడియం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష విరాళం ఇచ్చిన పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి



**మధిర కెరటం న్యూస్**

కుల మతాలకు అతీతంగా ప్రజల యొక్క అభిమానాన్ని పొందాలంటే అది కొందరికి మాత్రమే సాధ్యమవుతుంది. ఏదో పిలిచారు వచ్చాం ఫోటోలు దిగిపోయాం అనేది కాకుండా ఆయన వచ్చారు అంటే మాకు మేలు జరుగుతుంది అనే విషయం ఖమ్మం జిల్లా ప్రజలకు తెలుసు. ఎవరికైనా సహాయం చేయాలి అంటే చేస్తానని మాట ఇస్తే ఆ క్షణంలోనే సహాయాన్ని అందించే గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. శ్రీరస్తు కళ్యాణ మండపం దెందుకూరు నందు ఖుర్ ఆన్ కంఠస్థము గావించిన శుభ సందర్భంగా రెండవ బహిరంగ సభ ముస్లిం సోదరులు ఆదివారం నిర్వహించారు. ఈ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజా నాయకులు, ఖమ్మం జిల్లా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులు ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సభలో పాల్గొన్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని, మధిర ప్రాంతంలో ఉన్న ముస్లిం సోద శుభాకాంక్షలు తెలియజేసి వారి వంతుగా ముస్లిం సోదరులకు మసీదు నందు కాంప్లెక్స్ నిర్మాణానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ముస్లిం సోదర సోదరీమణులు మాజీ ఎంపీ పొంగులేటికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అన్నప్రాసన వేడుకకు హాజరైన

## అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని

**మధిర కెరటం న్యూస్**

మండల బీసీ సెల్ అధ్యక్షులు వేరుబిచ్చి రామయ్య పూర్ణమ్మ దంపతుల కుమారుడు గోపాలరావు రాజేశ్వరి ల పుత్రునీ ప్రాసన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్, ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు కె.వి.ఆర్ గార్డెన్ నందు ఆదివారం జరిగిన వేడుక కు అమ్మా ఫౌండేషన్ చైర్మన్, మల్లు నందిని విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై చిరంజీవి నీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, ఎస్సీ సెల్ మధిర మండల అధ్యక్షులు ధారా బాలరాజు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ పట్టణ పీసీసీ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్యా ,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, అవుల కిరణ్, తలుపుల వేంకటేశ్వర్లు, జింకల కోటేశ్వరరావు, పుట్టా పుల్లారావు, కృష్ణా రావు, సంగయ్య, పిచ్చయ్య, తదితరులు హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు.



# మహాసభల జయప్రదం కోరుతూ విస్తృత ప్రచారం




**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

డిసెంబర్ 5, 6, 7 తేదీలలో ఖమ్మం నగరంలో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం కోరుతూ ఆదివారం మండలంలోని చెరువుమాదారం నేలకొండపల్లి గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం గ్రామ శాఖల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ మహాసభల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కెవి రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగం వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. వ్యవసాయంతో పాటు వ్యవసాయ కార్మికులకు అత్యంత జీవనాధారంగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సైతం నీరుగార్చే ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పునరాలోచించి రైతులు సాగుచేసిన పంట ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధరలు చెల్లించాలని, వ్యవసాయ కూలీలకు కూలిబందు అమలు చేయాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మరిన్ని నిధులు కేటాయించి ప్రతి కూలికి 300 రూపాయల కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. ఈ మహాసభలలో రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. రైతులు, వ్యవసాయకూలీలు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దుగ్గి వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండదపు మురళీకృష్ణ, కూరపాటి అప్పారావు, కూచిపూడి శ్రీదేవి, ఎరదేశి నరసింహారావు, ఎస్కే మజీద్, పాలకుర్తి బోడయ్య నాగవెల్లి తిరపయ్య, పాలకుర్తి స్వామి, ఎస్కే మహిమూద్, బి రెడ్డి యాకయ్య, నూకతోటి లక్ష్మయ్య, కె.వి చారి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వజనని సేవరత్న అవార్డును అందుకుంటున్న కోనా నరసింహారావు




**మధిర కెరటం న్యూస్**

విశ్వజనని సేవరత్న అవార్డును అందుకుంటున్న మధిర పట్టణానికి చెందిన కోనా నరసింహారావు తెలంగాణ ఆంధ్ర హ్యూమన్ రైట్స్ ప్రధాన కార్యదర్శి. ఆదివారం నరసారావుపేట లో విశ్వజనని ఫౌండేషన్ వారు నిర్వహించిన విశిష్ట సేవ పునస్కారం స్థానిక వైఎస్సార్సీపీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులు, గౌరవాధ్యక్షులు విజయ్ కుమార్, ఫౌండర్ చైర్మన్ బొగ్గవరపు బ్రహ్మానందం, సినీ ఆర్టిస్ట్ గీతా సింగ్, జబర్దస్ట్ టివి, సినీ ఆర్టిస్ట్ అప్పారావు, సినీ ఆర్టిస్ట్ జూనియర్ శోభన్ బాబు ఆధ్వర్యంలో అందజేశారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను

# జయప్రదం చెయ్యండి

### రఘునాథపాలెం మండలంలో ముమ్మర ప్రచారం

- డిసెంబర్ 5,6,7 తేదీలలో ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.
- వ్య.కా.స జిల్లా అధ్యక్షుడు మెరుగు.సత్యనారాయణ పిలుపు.
- డిసెంబర్ 5న భారీ ప్రదర్శన,
- బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలిరండి.
- ముఖ్య అతిధిగా హాజరుకానున్న
- కేరళ ముఖ్యమంత్రి పినరయ్.విజయన్
- సీఐటీయూ జిల్లా నాయకులు యస్.నవీన్ రెడ్డి,
- డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల. రమేష్ లు వెల్లడి.
- చిమ్మపుడి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ
- విస్తృతంగా ప్రచారం నిర్వహించిన నాయకులు.

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి



డిసెంబర్ 5,6,7 తేదీలలో ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయలని,మహాసభలకు ముఖ్య అతిధిగా కేరళ ముఖ్యమంత్రి పినరయ్.విజయన్ గారు హాజరవుతున్నారని డిసెంబర్ 5న భారీ ప్రదర్శన, బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలిరావాలని వ్య.కా.స జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ ,సీఐటీయూ జిల్లా నాయకులు యస్.నవీన్ రెడ్డి, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల. రమేష్ లు పిలుపునిచ్చారు. మహాసభలను జయప్రదం చేయాలని స్థానిక చిమ్మపుడి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారానికై నిరంతరం వ్య. కా. స పోరాడుతుందని ప్రధానంగా కూలీలకు పెరిగిన ధరలకు అనుగుణంగా కూలిరేట్లు పెంచాలని, ఉపాధి హామీ కూలీలకు రూ.370 ఇవ్వాలని, ఇల్లులేని కూలీలకు డబల్ బెడ్ ఇళ్ళు, ఇళ్ల స్థలాలు ఉన్న వారికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వమే ఇళ్ళు కట్టి ఇవ్వాలని,పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను,గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని దేశంలోనూ,రాష్ట్ర వ్యాప్తంగాను వ్య. కా. స నిరంతరం పోరాటాలను నిర్వహిస్తుందని వారు అన్నారు.ఇప్పటికే ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక వందలాది గ్రామాలలో పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లను పెంచాలని పోరాటం చేసి విజయం సాధించాము, భవిష్యత్ లో ప్రజా సమస్యలపై పోరాటాల రూపకల్పనకు ఖమ్మంలో డిసెంబర్ 5,6,7 తేదీలలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలు భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతున్నాయని,ఈ మహాసభలకు కేరళ ముఖ్యమంత్రి పినరాయ్. విజయన్ గారు ముఖ్య అతిధిగా వస్తున్నారని, డిసెంబర్ 5న పెవిలియన్ గ్రౌండ్ లో జరిగే భారీ ప్రదర్శన, బహిరంగ సభకు వ్యవసాయ కూలీలు, ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రతాపనేని. వెంకటేశ్వర్లు, నాయకులు గుగులోత్.కుమార్, వీరయ్య, ప్రభాకర్, నరేష్,నరేందర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ము కోయ కళాకారులతో

# డ్యాన్సు చేసిన రాహుల్



వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

భారత్ జోడో యాత్ర కల్చరల్ కమిటీ చైర్మన్, సీఎల్పీ నేత, భట్టి విక్రమార్క ఏర్పాటు చేసిన ఖమ్మం జిల్లా ఆదివాసీలు ప్రదర్శించిన కొమ్ము కోయ డ్యాన్స్ ను రాహుల్ జీ మహబూబ్ నగర్ పాదయాత్రలోఆసక్తిగా తిలకించారు. స్త్రీ, పురుషులు కలసి లయబద్ధంగా అడుగులు వేస్తూ చేసే కొమ్ము కోయ ప్రదర్శనలో కళాకారులతో కలిసి రాహుల్ జీ అడుగులు వేస్తూ ఉత్సాహ పరిచారు. ఆదివాసీల కళారూపం గురించి రాహుల్ జి కి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క వివరించారు. “ఖమ్మంతోపాటు ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొండాకోనల్లో నివసించే ఆదివాసీలు తమదైన శైలిలో అనేకానేక కళారూపాలను సృష్టించారు. వాటిలో ‘కొమ్ము కోయ నృత్యం’ ప్రత్యేకమైంది, సృజనాత్మకమైంది. అడవి దున్న కొమ్ములు, నెమలీకల కలబోతతో.. అసలైన అందానికి అద్దం పడుతుంది. తలమీద ఎద్దు/ అడవి దున్న కొమ్ములతో చేసిన కిరీటం, దాని పైన నెమలి పింఛాలు ధరించి, మెడలో పెద్ద డోలు వేసుకొని చేసే ఈ నృత్య రూపకాన్ని ‘కొమ్ము డోలు’ అని కూడా వ్యవహరిస్తారు. పురుషులు కలసి లయబద్ధంగా అడుగులు వేస్తూ చేసే ప్రదర్శన అయినప్పటికీ, పురుషుల నృత్య పద్ధతి, స్త్రీల నృత్య పద్ధతికి కొంత వ్యత్యాసం ఉంటుంది. పురుషులు ప్రత్యేకమైన వస్త్రధారణతో డోళ్లను లయబద్ధంగా వాయిస్తూ, అడుగులో అడుగులు వేసుకుంటూ నృత్యం చేస్తారు. ఈ ప్రదర్శనను ‘పెర్మికోర్’ అని పిలుస్తారు. మహిళలు ఆకుపచ్చ చీరలు ధరించి, కొప్పులో పూలు పెట్టుకొని ఒకరిచేతులు ఒకరు పట్టుకొని ‘రేల’ పాటలు పాడుతూ నృత్యాన్ని ప్రదర్శిస్తారు. దీనిని ‘రేలా నృత్యం’” అని వ్యవహరిస్తారని వివరించారు. 10 నుంచి 15 మంది పురుషులు డోళ్లు వాయిస్తూ, లయబద్ధంగా అడుగులు కదిలిస్తూ వలయాకారంగా ‘పెరకోరు’అంటారని తెలిపారు.

## బండి సంజయ్ ఉద్యోగులకు

# క్షమాపణలు చెప్పాలి

### టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ డిమాండ్



వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

ఉద్యోగ సంఘాలు అమ్ముడు పోయాయన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలపై టీఎన్జీవో ఖమ్మం అధ్యక్షుడు అఫ్జల్ హసన్ తీవ్రంగా మండిపడ్డారు. అమ్మడం కొనడం బీజేపీ పార్టీ విధానమనీ, కుల, మతాల, చిచ్చులు పెట్టడం, దేశ ప్రజలను విభజించి పాలించటం బీజేపీకి అలవాటని అఫ్జల్హసన్ ఘాటుగా స్పందించారు. ఉద్యోగుల ఆత్మగౌరవం దెబ్బతినేలా పదే పదే అవమానించడం సంజయ్కి తగదని హితవు పలికారు. ఉద్యోగుల మనోభావాలు దెబ్బతినేలా నోరు పారేసున్న బండి సంజయ్ తక్షణమే ఉద్యోగులకు, ఉద్యోగ సంఘాలకు క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. పార్టీలు వేరు, రాజకీయాలు వేరు, ఉద్యోగ సంఘాలు వేరన్న విషయాన్ని బండి సంజయ్ గుర్తుంచుకోవాలని సూచించారు. ఉద్యోగులకు ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ కాదు తెలంగాణ కోసం జీతాలు, జీవితాలు ఫణంగా పెట్టిన చరిత్ర తెలంగాణ ప్రాంత ఉద్యోగులది అన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. అనేక సందర్భాల్లో తెలంగాణలో త్యాగం ఉద్యోగ సంఘాలదే ననీ, పిచ్చి పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని బండి సంజయ్కు అఫ్జల్ హసన్ హెచ్చరించారు. ఇప్పటికైనా క్షమాపణ చెప్పకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ సంఘాలు ఆందోళనకు దిగుతామనీ, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల సత్తా ఏమిటో బండి సంజయ్ కి, బీజేపీకి రుచి చూపిస్తామని టిఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హసన్ తీవ్రంగా హెచ్చరించారు.

## పంచాయతీ వర్కర్లకు

# పనిగంటలు కుదించాలి




వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు హేమ చందు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడుతూ 8 గంటల మాత్రమే పని చేయించాలని, ప్రతినెల ఐదో తారీకు లోపు వేతనాలు తప్పనిసరిగా చెల్లించాలని, కార్మికులకు కనీస వేతనం 18000 నిర్ణయించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని లేనియెడల సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించవలసి వస్తుందని హెచ్చరించారు. ప్రజాప్రతినిధుల,అధికారుల వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిహెచ్ నాగేశ్వరరావు నాగేష్ మంగలాల్ రవి రమేష్ నంద సైదయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు.